క్లుప్తంగా

సాగర్‌మాత ఆలయంలో ప్రత్యేక పూజలు



విజయపురిసౌత్: ప్రతి ఒక్కరూ దేవునిపై విశ్వాసంతో జీవించాలని సాగర్‌మాత ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ ఉద్బోధించారు. ఆదివారం సాగర్‌మాత దేవాలయంలో జరిగిన దివ్యబలిపూజ కార్యక్రమంలో ఆయన భక్తులనుద్దేశించి ప్రసంగించారు. తోటివారిని ప్రేమించటం క్రైస్తవ్యంలో ప్రధానమన్నారు. ఏసుక్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. ఏసు ప్రభువును ఈ ప్రపంచానికి అందించిన దివ్య మూర్తి మేరిమాత అని కొనియాడారు. దీనికి ముందు పలువురు భక్తులు దేవాలయంలో తలనీలాలు సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో జరిగిన తేరు ప్రదక్షిణలో పాల్గొన్నారు.

ప్రారంభమైన నిత్యసహాయ మాత వేడుకలు



మాచర్ల: పట్టణంలోని లక్షల రూపాయలతో నిర్మించిన నిత్యసహాయ మాత దేవాలయ ప్రతిష్ఠ, 57వ మహోత్సవాల సందర్భంగా ఆదివారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని రెవ. ఫా. కొమ్మారెడ్డి రఫేల్‌రెడ్డి నిర్వహించారు. అందులో భాగంగా ముందుగా పవిత్ర దివ్య పూజాబలి, వ్యాఖ్యోపదేశము నిత్య సహాయమహోత్సవ కార్యక్రమాన్ని జరిపి పతాక ఆవిష్కరణ జరిపారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎన్ సుందరరాజు, జె మర్రెడ్డి, కిరీటిరెడ్డి, ఎ ప్రకాష్, తుమ్మా మర్రెడ్డి, లక్ష్మయ్యతో పాటు ఆయా సెయింటాన్స్ సంస్థలకు చెందిన హెచ్‌ఎంలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

500 మందికి వైద్య పరీక్షలు



దాచేపల్లి : మండలంలోని పెదగార్లపాడులో ఉచిత వైద్యశిబిరం ఆదివారం నిర్వహించారు. వున్నం చారిటబుల్ ట్రస్ట్, పిడుగురాళ్ల వున్నం హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య ప్రారంభించారు. డాక్టర్లు వున్నం నాగమల్లేశ్వరరావు, వున్నం దీపిక, అశోక్, పవన్‌కుమార్, అఖిల తదితరులు 500 మంది రోగులకు సాధారణ జబ్బులతో పాటుగా ఎముకలు, నరాలు, కీళ్లు, స్త్రీల సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కటికాల వరలక్ష్మీ, పుప్పాల శివ, కర్పూరపు వెంకటకోటయ్య, ముత్యం చెన్నారెడ్డి, వున్నం శ్రీనివాసరావు, గడిపూడి బుజ్జి పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య



నరసింహారావు (ఫైల్)

దుర్గి: ముటుకూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పిన్నబోయిన నరసింహారావు (37) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య నారాయణమ్మ, ఇద్దరు కుమారులున్నారు. వైఎస్సార్ సీపీ పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటారు. చిన్న వయసులో మృత్యువాత పడడంతో కుటుంబ సభ్యుల రోదనలతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నరసింహారావు మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ద్విచక్ర వాహనాలను దగ్ధం చేసిన దుండగులు

నరసరావుపేట టౌన్: ఇంటి ముందు నిలిపిన వాహనాలను గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించిన సంఘటన ఆదివారం వెలుగు చూసింది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోటప్పకొండ రోడ్డు సాంబశివరావుపేటలో నివాసం ఉంటున్న షేక్ చాంద్‌బాషా రోజూ మాదిరిగానే తన ద్విచక్రవాహనాన్ని శనివారం రాత్రి ఇంటి ముందు నిలిపాడు. ఆదివారం ఉదయం లేచి చూసేసరికి వాహనం దగ్ధమై కనిపించింది. అదే విధంగా పక్క వీధిలో ఇంటి ఎదుట పార్క్ చేసిఉన్న పసుపులేటి చంద్రశేఖర్‌కు చెందిన వాహనానికి దుండగులు నిప్పు అంటించారు. సమాచారం అందుకున్న సీఐ వీరేంద్రబాబు సంఘటనా స్థలానికి చేరుకొని దగ్ధమైన రెండు ద్విచక్రవాహనాలను పరిశీలించారు.

అన్నదాతలకు ప్రభుత్వం అండగా ఉంది

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి : రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్నదాతలకు ప్రభుత్వం అండగా ఉందని గురజాల శాసన సభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని పొందుగల గ్రామంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే కాసు శనివారం రాత్రి ప్రారంభించారు. ఉపసర్పంచ్ షేక్ హిమామ్‌వలి, సర్పంచ్ తండా బుడేసా, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్‌సత్తార్ ఎమ్మెల్యే కాసుకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కాసు మాట్లాడారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతుల పంటలకు సాగుకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందని, రైతులకు కావాల్సిన ఎరువులు కూడా లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన చెప్పారు. అవసరమైతే రైతు భరోసా కేంద్రాలకు శాస్త్రవేత్తలను తీసుకువచ్చి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే కాసు అన్నారు. పిడుగురాళ్లకు రూ.120 కోట్ల తాగునీటి పథకాలు మొదలు పెట్టి 17 వేల కనెక్షన్లుగాను ఇప్పటికే 5వేల కనెక్షన్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నామని ఆయన చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని, మండుటెండల్లో మంచినీటి కోసం అడపడుచులు ఇబ్బందులు పడకుండా నియోజకవర్గంలోని 57 గ్రామాల్లో రూ.77 కోట్లతో మంచినీరు అందించే కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన పేర్కొన్నారు.

అర్హులందరికి ఇల్లు కట్టిస్తాం....

నియోజకవర్గంలో అర్హులందరికి ఇల్లు కట్టిస్తామని ఎమ్మెల్యే కాసు చెప్పారు. గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నరసరావుపేట పార్లమెంట్‌ను అర్బన్ డెవలప్‌మెంట్ కింద గుర్తించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోరిన వెంటనే ఆమోదం తెలిపారని, దీని ద్వారా పల్నాడు ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు నగర పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఇళ్ల నిర్మాణాలు జరిగాయని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇళ్లు నిర్మించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సొంత స్థలాలు ఉన్న నిరుపేదలు ఇళ్ల మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఇళ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కాసు అన్నారు. నియోజకవర్గ పరిధిలో 10 వేలకు పైగా ఇళ్ల దరఖాస్తులు వస్తాయని భావిస్తున్నామని, నిరుపేదలు ఎంతమంది దరఖాస్తు చేసుకున్న సొంతింటి కలను సాకారం చేసేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే కాసు వ్యాఖ్యనించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ బ్రహ్మనాయుడు, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, సర్పంచ్ తండా బుడేసా, ఉపసర్పంచ్ షేక్ హిమామ్‌వలి, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్‌సత్తార్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్లు గొట్టిముక్కల పెదహనిమిరెడ్డి, మునగా నిమ్మయ్య, పార్టీ మండల కన్వీనర్ కోట కృష్ణా, మాజీ కన్వీనర్ షేక్ జాకీర్‌హుస్సేన్, మాజీ సర్పంచ్‌లు బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, మందపాటి రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీతిరుపతమ్మ కల్యాణం



అమ్మవారి కల్యాణంలో పాల్గొన్న చేస్తున్న ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని ముత్యాలంపాడు రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీతిరుపతమ్మ తల్లి కల్యాణ మహోత్సవం ఆదివారం కన్నుల పండువలా జరిగింది. లక్ష్మీతిరుపతమ్మ తల్లిని, గోపయ్య స్వామిని ప్రత్యేకంగా అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజలు చేశారు. అనంతరం అమ్మవారి వార్షిక కల్యాణాన్ని జరిపించారు. ప్రత్యేకంగా అలంకరణ చేసిన వేదికపై అమ్మవారి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసి కల్యాణం జరిపించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసి పట్టువస్త్రలు సమర్పించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, మాజీ ఎంపీపీ అంబటి శేషగిరిరావు, మాజీ చైర్మన్ మునగా నిమ్మయ్య, మాజీ జెడ్పీటీసీ భూషణం చెన్నయ్య, కౌన్సిలర్లు శ్రీరాంపొలు, నాయకులు అంబటి ఆంజనేయులు, కుందురు తిరుపతిరెడ్డి, పొనాది వెంకటనారాయణ తదితరులు అమ్మవారికి పూజలు చేశారు.

సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దు

డీటీఓ పరందామయ్యరెడ్డి



చెక్‌పోస్ట్ అధికారులకు సూచనలు ఇస్తున్న రవాణశాఖ జిల్లా అధికారి పరందామయ్యరెడ్డి

దాచేపల్లి : విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని రవాణశాఖ జిల్లా అధికారి పరందామయ్యరెడ్డి అన్నారు. గామాలపాడు పరిధిలోని రవాణశాఖ చెక్‌పోస్ట్‌ను ఆదివారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం రోడ్డుపై రాకపోకలు సాగించే వాహనాలు ఆపి తనిఖీలు నిర్వహించారు. చెక్‌పోస్ట్ అధికారులకు డీటీఓ పలు సూచనలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదమని, మద్యం సేవించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీటీఓ పరందామయ్య చెప్పారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను రవాణ చేయడం ప్రమాదకరమని, గూడ్స్ వాహనాల్లో సరుకులు మాత్రమే రవాణ చేయాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని ఆయన సూచించారు. వాహనాలకు సంబంధించిన పన్నులు సకాలంలో చెల్లించాలని డీటీఓ పరందామయ్య చెప్పారు. డీటీఓ వెంట చెక్‌పోస్ట్ ఇన్‌చార్జీ శేషిరెడ్డి, ఎంవీఐలు కెవిఎల్. రావు, ధర్మేంద్ర తదితరులున్నారు.

స్వాతంత్య్ర సమరయోధుడుకి పలువురి నివాళి



స్వాతంత్ర సమరయోధుడు కర్పూరపు కోటయ్య మృతికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే



కర్పూరపు కోటయ్యకు నివాళులర్పిస్తున్న రాష్ట్ర బీసి సంఘం అధ్యక్షుడు కేసాని శంకర్ గౌడ్

మాచర్ల: స్వాతంత్ర సమరయోధుడు కర్పూరపు కోటయ్య (98)మృతి బాధాకరమని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం కర్పూరపు కోటయ్య మృతికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు కర్పూరపు కోటయ్య మృతి బాధాకరమన్నారు. బీసిల అభివృద్ధికి కృషి చేశారన్నారు. అదే విధంగా దేవుని సేవలో నిమగ్నమైన కోటయ్య సేవలు ఎనలేనివన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని, అత్యవసర సమయంలో జైలుకు వెళ్లి మూడు సార్లు మాచర్ల అసెంబ్లీ అభ్యర్థిగా వివిధ పార్టీల తరుపున పోటీ చేసిన కోటయ్య సేవలు ఎనలేనివన్నారు. పలువురు ఆయన మృతికి ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, రాష్ట్ర బీసి సంఘం అధ్యక్షుడు కేసాని శంకర్‌రావు, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ చైర్మన్ తురక కిషోర్, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావుతో పాటు పలువురు నాయకులు, ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆదివారం సంప్రదాయ పద్ధతిలో ఆయన అంత్యక్రియలు జరిపారు.

స్వాతంత్ర సమరయోధుడు కోటయ్య మృతికి పలువురి నివాళి

మాచర్ల: రాష్ట్ర బీసి సంఘం అధ్యక్షులు కేసాని శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలో మృతిచెందిన స్వాతంత్ర సమరయోధుడు కర్పూరపు కోటయ్యకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటయ్య సేవల గురించి తెలిపారు. పూలమాల వేసి కుటుంబ సభ్యులకు సంఘం తరపున ఓదారుస్తూ ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో వివిధ బీసి సంఘ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా స్వామి వార్ల కల్యాణోత్సవాలు



మాచవరంలో శ్రీలక్ష్మి తిరుపతమ్మ కల్యాణం

మాచవరం: మండలంలోని పలు గ్రామాల్లో లక్ష్మితిరుపతమ్మ గోపయ్యల కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిన్నెల్లిలో రైస్‌మిల్లు వద్ద, మాచవరంలోని జెడ్పీ హైస్కూల్ వద్ద, పెట్రోల బంక్ వద్ద, వేమవరంలో దేవాలయాల్లో అమ్మవారి కల్యాణ వేడుకలు నిర్వహించారు. దంపతులు పీటలపై కూర్చొని కల్యాణాన్ని జరిపించారు. పూజారులు శాస్త్రోక్తంగా వేద మంత్రాలతో మంగళధారణ కార్యక్రమం నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు నిర్వాహక కమిటీ సభ్యులు అమ్మవారి తీర్ధ ప్రసాదాలు అందించారు. సందర్భంగా మహాఅన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లక్ష్మినరసింహాస్వామి కల్యాణోత్సవం...

మండలంలోని మల్లవోలు గ్రామంలో శ్రీరాజ్యలక్ష్మి సహిత శ్రీ లక్ష్మినరసింహాస్వామి 31వ కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని భక్తులు పీటలపై కూర్చొన్నారు. పూజారులు వేద మంత్రాలతో స్వామివారి కళ్యాణాన్ని జరిపించారు. దేవాలయానికి భక్తుల వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. పూజారులు స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. కల్యాణానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

గ్రామ సచివాలయాల మండల కన్వీనర్‌గా వెంకటేశ్వరరెడ్డి



ప్రభుత్వ విప్ రామకృష్ణారెడ్డితో వెంకటేశ్వరరెడ్డి

కారెంపూడి: గ్రామ సచివాలయాల మండల కన్వీనర్‌గా మండలంలోని పెదకొదమగుండ్ల గ్రామ శివారు రెడ్డిపాలెంకు చెందిన అల్లు వెంకటేశ్వరరెడ్డి(యూత్)ను ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నియమించారు. ప్రభుత్వ సూచనల మేరకు సచివాలయాల మండల కన్వీనర్‌గా వెంకటేశ్వరరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వ విప్ పీఆర్కే ఆదేశాలిచ్చారు. వెంకటేశ్వరరెడ్డి గతంలో పార్టీ మండల యూత్ అధ్యక్షుడుగా అంకితభావంతో పనిచేశారు. ఈ నేపథ్యంలో ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వ విప్ పీఆర్కే వెంకటేశ్వరరెడ్డికి కీలక పదవీ బాధ్యతలను అప్పగించారు. తన నియామకాన్ని ప్రోత్సహించిన వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, మండల పార్టీ పెద్దలకు వెంకటేశ్వరరెడ్డి ధన్యవాదాలు తెలుపుతూ ప్రభుత్వ విప్ పీఆర్కే తనపై ఉంచిన బాధ్యతలను, విధులను అంకితభావంతో నిర్వహిస్తానని వెంకటేశ్వరరెడ్డి చెప్పారు.

విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలి

ఈఈ హరిబాబు



విద్యుత్ మీటర్లును పరిశీలిస్తున్న ఈఈ

గురజాల : విద్యుత్ శాఖ అధికారులకు ప్రజలు సహకరించి ప్రతి నెలా విధిగా విద్యుత్ బిల్లులు కట్టి సహకరించాలని మాచర్ల ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జె హరిబాబు తెలిపారు. నగర పంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో కరెంటు మీటర్లును ఆదివారం ఈఈ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యుత్ మీటర్లును ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించడం జరుగుతుందని ఆపై వాడితే మాత్రం తప్పనిసరిగా విద్యుత్ బిల్లులు చెల్లించాలన్నారు. అదే విధంగా పంట పోలాల్లో రైతులు విద్యుత్ మోటర్లు వద్ద స్వతహాగా మరమ్మతులు చేసుకోరాదన్నారు. పంట పొలంలో ఏదైనా విద్యుత్ సమస్య ఉంటే విద్యుత్‌శాఖకు సమాచారం ఇస్తే మరమ్మతులు చేయడం జరుగుతుందని స్వతహగా విద్యుత్ మరమ్మతులు చేసుకుని మృత్యువాత పడవద్దన్నారు. విద్యుత్ షాక్‌కు గురై మృత్యువాత పడడం ఎంతో బాధకరమన్నారు. స్టాటర్లు ఏర్పాట్లు, విద్యుత్ తీగలు కిందకు వేలాడినవి, విద్యుత్ ట్రాన్సుఫార్మర్ నుంచి విద్యుత్ సర ఫరా అవుతుందా లేదా అని చెక్‌చేయడం వంటివి రైతులు చేయరన్నారు. తడి చేతులతో విద్యుత్ తీగలను పట్టుకోరాదని మరమ్మత్తులు చేయరాదన్నారు. ఈఈతో పాటు విద్యుత్‌శాఖ ఏఈ మస్తాన్‌వలి , కేశవరెడ్డి తదితరులున్నారు.

రబీసీజన్‌కు పుష్కలంగా ఎరువులు



రైతుభరోసా కేంద్రానికి దిగుమతి చేస్తున్న ఎరువులు

నకరికల్లు: రబీసీజన్‌లో ఎరువుల కోసం రైతులు ఆందోళనా చెందాల్సిన అవసరం లేదని పుష్కలంగా ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు తెలిపారు. మండలంలోని పలు రైతుభరోసా కేంద్రాలకు ఆదివారం ఎరువులు దిగుమతి అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంకలగుంట-1లోని రైతుభరోసా కేంద్రంలో డిఏపి 10టన్నులు, ఎంఓపి 6టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 6టన్నులు, కుంకలగుంట-2లోని రైతుభరోసాకేంద్రంలో యూరియా 15టన్నులు, డిఏపి 5 టన్నులు, దేచవరం గ్రామంలోని రైతుభరోసాకేంద్రంలో 20టన్నుల యూరియా అందుబాటులోకి వచ్చిందన్నారు. మరో 100టన్నుల యూరియా సోమవారం దిగుమతి చేసుకోనున్నట్లు తెలిపారు. రైతులు సూచనల మేరకు ఎరువులు వాడాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మాఘపౌర్ణమి పూజలు



పట్టణంలో తులసీదళముల అలంకరణలో శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు



ప్రత్యేక పూజలు చేస్తున్న ఆర్యవైశ్య మహిళ సంఘం, లలితా భక్త సమాజం

సత్తెనపల్లి: పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో లలిత జయంతి, మాఘ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని అమ్మవారికి తులసీ దళాలతో విశేషమైన అలంకరణ చేపట్టి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా సంఘం, లలితా భక్త సమాజం సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు చేశారు. 12 గంటల పాటు నిరంతరంగా సప్తాహం, సర్వ మంగళ మాంగల్యే .. అంటూ పారాయణం చేశారు. కల్యాణ మండపంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి లక్ష్మీ, నాళం పార్వతిదేవి, రంగా రమాదేవి, కోట నాగవరలక్ష్మి, చుండురు లక్ష్మీ, తునుగుంట్ల నాగ కన్యాకుమారీ, పెరుమాళ్ళ రాజ్యలక్ష్మీ తోపాటు అనేకమంది మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం అధ్యక్షుడు శింగరి మధుసూదనరావు, కమిటీ సభ్యులు కార్యక్రమం చేసుకోవడానికి అవకాశం కల్పించినందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

నరసరావుపేట టౌన్: రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే ఎస్ఐ టి.సుబ్బారావు ఆదివారం తెలిపారు. నరసరావుపేట రైల్వే స్టేషన్ నుంచి మునమాక రైల్వే స్టేషన్ మార్గమధ్యంలో సుమారు 60 సంవత్సరాలు వయస్సు గల వ్యక్తి పట్టాలు దాటుతుండగా డోన్ నుంచి గుంటూరు వెళుతున్న రైలు ఢీకొంది. సంఘటనలో తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుడు గోధుమ రంగు నిండు చేతుల చొక్కా, తెలుపు రంగు పంచె ధరించి ఉన్నాడు. మృతుడి ఆనవాళ్లు తెలిసిన వారు రైల్వే పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

ఓంకారేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

నాదెండ్ల: ఎండుగుంపాలెం గ్రామంలో కొలువైయున్న గంగాపార్వతి సమేత ఓంకారేశ్వరస్వామి దేవాలయ 21 వార్షికోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివార్లను ఉదయం ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. గోత్రనామ అభిషేకాలు చేశారు. శాంతిహోమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామివార్లకు ఘనంగా కళ్యాణం జరిపి గ్రామోత్సవం నిర్వహించారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట



అమ్మవారిని పూజిస్తున్న భక్తులు

పిడుగురాళ్లరూరల్: వేదపండితుల మంత్రోచరణ నడుమ వైభవపేతంగా శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి పలు దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని తుమ్మలచెరువు గ్రామ శివారులో ఉన్న అంజనీపురంలో వేంచేసియున్న శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ దేవస్థానంలో శ్రీ గణపతి, మహాలక్ష్మీ, గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ, నాగరాజు, అర్ధనారీశ్వరుడు, నంది, పోతురాజు, అంకమ్మతల్లి వంటి దేవత మూర్తుల విగ్రహాలను వేదపండితుల నిర్ణయించిన దివ్య ముహుర్తన ప్రతిష్టింపజేశారు. దీనిలో భాగంగా ఉదయం గణపతి పూజ, మూల మంత్ర హోం, కలావాహనం, గోదర్శనం, పూర్ణాహుతి, శాంతి హోమం వంటి కల్యాణం నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వైభవంగా వెంకటేశ్వర స్వామివారి కల్యాణం

పిడుగురాళ్ల: వెంకటేశ్వర స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవం ఆదివారం నిర్వహించారు. ఉదయం 5 గంటలకు పంచామృతాభిషేకం, ఉదయం 9 గంటలకు విశేష హోమం, ఉదయం 10 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవం, మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు నగర పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. పుణ్య దంపతులచే స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు.

మాఘ పౌర్ణమి ప్రత్యేక పూజలు

మాచర్ల: పట్టణంలోని మాఘ పౌర్ణమి సందర్భంగా వివిధ దేవాలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పత్తి ఫ్యాక్టరీ లోని సాయిబాబా దేవాలయంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా పట్టణంలోని శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో అన్నదానం జరిపి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ దేవాలయాలలో ఘనంగా పౌర్ణమి పురస్కరించుకుని పూజా కార్యక్రమాలు జరిపి భక్తులకు అర్చకులు, కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నేడు కృష్ణా జలాశయంలో చేపపిల్లలు విడుదల

విజయపురిసౌత్: ప్రభుత్వ విప్, వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విజయపురిసౌత్‌లోని లాంచీస్టేషన్ వద్ద కృష్ణా జలాశయంలో మత్స్యకారుల జీవనోపాధి కోసం సోమవారం 2లక్షల 70వేల చేపపిల్లలను విడుదల చేయనున్నట్లు మత్స్యశాఖ అభివృద్ధి అధికారి రఘుకిషోర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ఉదయం 10.30 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండా రెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళి, జిల్లా మత్స్యశాఖ అధికారి సంజీవరావు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నట్లు తెలిపారు.

సంఘం అభివృద్ధికి సహకరించండి

గురజాల : బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి సంఘ సభ్యులు అందరూ సహకరించాలని బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు రెంటాల నాగేశ్వరరావు కోరారు. స్థానిక శ్రీ పాతపాటేశ్వరి అమ్మవారి దేవాలయం నందు ఆదివారం సాయంత్రం బ్రాహ్మణ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి ప్రతి నెలా సంఘ సభ్యులు రూ.100లు చెల్లించాలని తీర్మానం చేశారు. బ్రాహ్మణ సంఘం కొరకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు స్థల సేకరణ గురించి , శ్మశాన వాటిక బాగు కొరకు వంటి అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా బ్రాహ్మణ సమాఖ్య ఉపాధ్యక్షుడు నారాయణభట్ల సుబ్రమణ్యం, న్యాయ సలహాదారులు ఆచంట శ్రీనివాసరావు, దివాకరుని రాధకృష్ణమూర్తి, మద్దాలి రాంబాబు, పి.బి సుబ్రమణ్యం, కె సోమనాధ శాస్త్రీ, కె.వి శేషగిరిరావు, గుండిమి నాగేంద్ర, తంగెడ లక్ష్మీ నారాయణ ప్రసాద్ తదితరులున్నారు.

చర్చి నిర్వహణకు ఆర్థికసాయం

నాదెండ్ల: మతాలన్నీ మంచినే బోధిస్తాయని, సాటి మనుషులను ఆదుకోవటం, సమాజాభివృద్ధికి దోహదపడటం ఉత్తమ మార్గమని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా చెప్పారు. నాదెండ్ల మండలం, చిరుమామిళ్ల గ్రామంలోని కృపా మినిస్ట్రీస్ చర్చి నిర్వహణకు ఫౌండేషన్ తరపున రూ.15 వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం అందించారు. మాజీ ఎంపీపీ కంజుల వీరారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.